
# వైభవంగా తిరుప్పావడ సేవ



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 08;**చింతలూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక తృతీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుప్పావడ సేవ (అన్నకూటోత్సవం) నిర్వహించారు. ఇందులో భాగంగా 58 కేజీల పులిహోరను రాశిగా పోసి స్వామి రూపంలో తీర్చిదిద్ది స్వామివారికి నివేదన సమర్పించారు. అనంతరం ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ సేవను తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# గరుడ వాహనంపై గోవిందుని విహారం



పులకించిన భక్తజనం

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 08;**చింతలూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అయిన ఆదివారం నాడు స్వామివారు శ్రీదేవి భూదేవి సమేతంగా రాజమన్నారు అలంకారంలో తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ వాహనాన్ని అధిరోహించి ఊరేగారు. ఇటు గరుడను నీవెక్కినను పట పట దిక్కులు బగ్గన పగిలే అన్న అన్నమాచార్య కీర్తనను గుర్తుచేస్తూ గరుడ వాహనంపై స్వామివారి వైభవాన్ని తిలకించడానికి భక్తజనం పోటెత్తారు. అశేష భక్తజన సందోహం గోవింద నామస్మరణ గావిస్తూ ఉండగా భక్తులను అనుగ్రహిస్తూ స్వామి వారి గరుడ వాహన సేవ ఆద్యంతం ఆధ్యాత్మిక వైభవంతో సాగింది.


# చేదువాడలో వాలీబాల్ పోటీలు



**కాజులూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 8:**కౌలు రైతు సంఘం మహాసభల సందర్భంగా చేదువాడలో వాలీబాల్ పోటీలుకౌలు రైతు సంఘం జిల్లా మహాసభల సందర్భంగా కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో విద్యార్థులు, యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ఎం. రాజశేఖర్, వళ్ళు రాజబాబు మాట్లాడుతూ మండలంలోని ప్రజాసమస్యలపై సంఘం నిరంతరం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గ్రామాల్లో క్రీడా మైదానాల లేమిని ప్రస్తావిస్తూ నెహ్రూ యువకేంద్రం ద్వారా క్రీడా సామగ్రి అందించాలని కోరారు. విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాజులూరు మండల కౌలు రైతు మహాసభ ఫిబ్రవరి 17న అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సీహెచ్ లోవరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఎప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో సీహెచ్ అనిల్ టీం విజేతలుగా, జి. ప్రశాంత్ టీం రన్నర్స్‌గా నిలిచాయి. జూనియర్ విభాగంలో రిషి టీం విజేతలుగా, ఆర్. టీం రన్నర్స్‌గా నిలిచాయి. కార్యక్రమ నిర్వహణలో అసఘర్ హుస్సేన్, కిరణ్, దుర్గాప్రసాద్ సహకరించారు.

# ర్యాలి ప్రధాన రోడ్డు దుస్థితి.. భక్తులు, ప్రయాణికుల అవస్థలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి8:** ర్యాలి వరకు వచ్చే ప్రధాన రహదారి ప్రస్తుతం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కేవలం 9 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ రహదారి అంతటా గుంటలు ఏర్పడి వాహనాల రాకపోకలు అత్యంత ప్రమాదకరంగా మారాయి. రోడ్డుకు ఒక వైపు పంట కాలువ, మరో వైపు మురుగు కాలువ ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు తప్పుకునే అవకాశం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కాలువ గట్టుపై చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసనతో పాటు ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో నిత్యం విద్యార్థులు, రైతులు, కార్మికులు ప్రయాణించాల్సి వస్తుండటంతో వారి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ర్యాలి జగన్మోహిని కేసు స్వామి దర్శనానికి దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. అయితే ఆలయానికి చేరుకునే ప్రధాన మార్గమే ఇలా దయనీయ స్థితిలో ఉండటంతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రహదారి పూర్తిగా దాటలేని స్థితికి చేరుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇదే మార్గంలో గతంలో బ్రిటిష్ పరిపాలన కాలంలో నిర్మించిన వంతెన ప్రస్తుతం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. వంతెన ఎప్పుడైనాకూలిపోతుందేమోనన్న భయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ, గుంటల మరమ్మత్తు, చెత్త తొలగింపుతో పాటు వంతెన పునర్నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని గ్రామ ప్రజలు, భక్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## వందే మాతరం కోస్టల్ సైక్లోతన్2026కు కాకినాడలో ఘనంగా ప్రారంభం






**కాకినాడ,పెన్ పవర్, ఫిబ్రవరి 8:**వందే మాతరం కోస్టల్ సైక్లోతన్2026 కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు కాకినాడ పోర్ట్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం. మురళీధర్,ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్ రాజేంద్ర సింగ్,కాకినాడ పోర్ట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సైకిల్ ర్యాలీని ఎం.మురళీధర్, రాజేంద్ర సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. మార్గమధ్యలో మత్స్యకారులు, ఉపాధ్యాయులు,పలు శాఖల అధికారులు పాల్గొని ర్యాలీకి స్వాగతం పలికారు. అనేక మంది సైక్లిస్టులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ ర్యాలీ కాకినాడ పోర్ట్ నుంచి రాజోలు మీదుగా సఖినేటిపల్లి, నర్సాపూర్,కృతువెన్ను మార్గంగా మహిళీపట్నం వరకు సాగనుంది.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.



-కిర్లంపూడి ఎంపీపీ తోట రవి.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి, 08**:కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ తోపాటు గ్యాస్ బండ స్టవ్ ,రెగ్యులేటర్ ,బాండ్ )కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తోట రవి, వీరవరం సొసైటీ ఛైర్మన్ తోట గాంధీ, వీరవరం గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ గొల్లపల్లి సూరిబాబు చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నూకాంబిక ఆలయానికి పది వేల రూపాయలు విరాళం.



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 08;** చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి నెల్లూరు పట్టణానికి చెందిన గుడా ఆది వెంకట నరసింహమూర్తి కళావతి దంపతులు రూ.10 వేలు విరాళం అందజేశారు. ఇటీవల కాలంలో ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఆలయ రాజగోపురములు నిర్మాణానికి తన వంతు భాగంగా ఈ విరాళాన్ని ఆది వెంకట నరసింహమూర్తి దంపతులు ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ వీరి అప్పారావు కు అందజేశారు. విరాళం అందించిన ఆది వెంకట నరసింహమూర్తి దంపతులు ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గన్ని వెంకట్రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# చింతలూరు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న చిర్ల

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 08;**ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, గ్రామ సంక్షేమం, ప్రజల సుఖశాంతుల కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండ రాజుల బాబు పండుగ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 8:**గండేపల్లి మండలం కే గోపాలపురం గ్రామంలో కొండ దొరలు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కొండ రాజుల బాబు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరల కమిటీ సభ్యులు అడ్డాల అప్పారావు, నాగులపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ తరతరాలుగా తమ వంశస్తులైన ఎస్టి కులస్తులు అందరూ కలిసి కే గోపాలపురం గ్రామంలోని తమ పొలాల్లో ఈ పండగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మామిడి జీడి మామిడి పూత సమయం ప్రారంభం కాగానే ప్రతి ఏటా ఈ పండుగను నిర్వహిస్తామన్నారు. ఇటీవల కాలంలో తమ పంచాయతీ మల్లేపల్లి నుంచి ఎన్ టి రాజా పురం గ్రామానికి మార్చడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఎస్టి కుల ధ్రువపత్రాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్డీవోకు వినతి పత్రం అందజేసినప్పటికీ నేటికి చర్యలు తీసుకోలేదని వాపోయారు. గతంలో తమ గ్రామాన్ని మల్లేపల్లి గ్రామ శివారు కే గోపాలపురం గ్రామంగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఎస్టీ రాజాపురం పంచాయతీ అని రావడంతో తమ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు కోసం గానీ, ఇతర విషయాల్లో గాని తాము నష్టపోతామని ఇప్పటికైనా అధికారులు తమను గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలను అందించడంతోపాటు ఎన్ టి రాజపురం గ్రామ శివారు కే గోపాలపురం గా అయిన తమ పంచాయతీని గుర్తించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో అడ్డాల గాంధీ, గుమ్మడి పొట్టియ దొర, గ్రామ పెద్దలు అరిగే వెంకటరమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక.


- 40 ఏళ్ల ఆ కలయిక అపూర్వం



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 08:**కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో 10 తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు తృతీయ ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా అత్యంత కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు, మిత్రులందరూ పాఠశాలకు చేరుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దశాబ్దాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు అలింగనం చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. వృత్తిరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, స్నేహం కోసం చదువుకున్న పాఠశాలకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని, 40 ఏళ్ల తర్వాత తమ చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తోటి స్నేహితులకు పేరు పేరు నా పలువురు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హౌసి, లెమన్ స్పూన్ బకెట్ బాల్ వంటి ఆటలు ఆడి చాలా ఉత్సాహంగా గడిపారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేచేసారు.ఈ కార్యక్రమంలో సేనాపతి కన్నబాబు,గొడే శేఖర్, ఎల్ ఐ సి బుజ్జి,గొడే బుజ్జి,గొంప రామకృష్ణ,గొంప లక్ష్మినారాయణ, పడమటి పండు,బళ్ళ చంద్రమోహన్, గంటా రామకృష్ణ, కిల్లంపల్లి గున్నబాబు,పువ్వల స్వామి,గుబ్బల రాఘవ,దొడ్డి పైడిరాజు,గుద్దాటి ఆనందరావు,ఉడతా అప్పారావు, బోణం ఉమాదేవి, శేషవేణి, నర్సామాంబ, శ్యామల,శుద్దపల్లి లలిత, వట్టూరి విజయలక్ష్మి అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాలలో సందడి చేశారు.
ఆరోగ్యకర జీవనానికి రన్నింగ్, వాకింగ్ దోహదం

## రావులపాలెంలో కోనసీమ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం, పెన్ పవర్ ఫిబ్రవరి8:**ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణకు రోజులో కొంతసేపు రన్నింగ్, వాకింగ్ తప్పనిసరని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం రావులపాలెంలో కోనసీమ గోదావరి రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, తేజారెడ్డిమణిహంస దంపతుల నిర్వహణలో చేపట్టిన 3కె, 5కె, 10కె మారథాన్ రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బండారు, 10కె, 5కె, 3కె రన్ కార్యక్రమాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొంత దూరం రన్నింగ్‌లో పాల్గొని రన్నర్లను ఉత్సాహపరిచారు. పెద్ద పట్టణాల్లో నిర్వహించే మారథాన్ రన్ కార్యక్రమాన్ని రావులపాలెం వంటి ప్రాంతంలో నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు.నేటి జీవనశైలిలో అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వాటికి పరిష్కారంగా క్రమం తప్పని వ్యాయామం అవసరమని డాక్టర్లు, పరిశోధకులు సూచిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఉండాలంటే ప్రతిరోజూ కొంత సమయం నడక, పరుగు లేదా ఇతర వ్యాయామాలకు కేటాయించాలని సూచించారు. వాకింగ్, రన్నింగ్ అనేవి అందరూ సులభంగా ఆచరించగల ఆరోగ్య సాధనాలన్నారు.ఆరోగ్య పరిరక్షణకు వాకింగ్, రన్నింగ్ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం, ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి మారథాన్ రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, చిలువూరి సతీష్ రాజు, చిన్నం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు





- రూ.3.60 కోట్ల అభివృద్ధి
- పనులకు శంకుస్థాపన
- ఆరు వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి భూమిపూజ
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 8:**పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధికి పునాది అన్న జాతిపిత మహాత్మా గాంధీజీ మాటలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రూ.3.60 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.
గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెదిరేశ్వరం గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రావులపాడు గ్రామంలో జాతీయ రహదారి నుంచి ఆర్అండ్‌బి రోడ్డు వరకు (అరటి పళ్ల మార్కెట్ రోడ్డు) రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
కొమరాజులంక బ్రిడ్జి నుంచి కొత్తపేటమండపల్లి ఏటిగట్టు వరకు రూ.90 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రావులపాలెం గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈతకోట గ్రామంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు, రూ.90 లక్షలతో నిర్మించిన రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించారు. పొడగట్లపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో, గోపాలపురం గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు.అలాగే మండలంలోని ఈతకోట, గోపాలపురం2, కొమరాజులంక, ముమ్మిడివరప్పాడు,రావులపాలెం గ్రామాల్లో ఒక్కోటి రూ.36 లక్షల చొప్పున మొత్తం రూ.2.16 కోట్లతో నిర్మించనున్న ఆరు వెల్నెస్ సెంటర్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈతకోట గ్రామంలో సుమారు రూ.1.20 కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.
గ్రామాల అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాబోయే మూడేళ్లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ డీఆర్ఓగా తిప్పే నాయక్ బాధ్యతలు



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 08:**కాకినాడ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్ఓ) డాక్టర్ డి. తిప్పే నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.
2024 ఎన్నికల సమయంలో కూడా ఆయన కాకినాడ డీఆర్ఓగా విధులు నిర్వహించగా,అనంతరం బదిలీపై అనంతపురం జిల్లా కెఆర్ఆర్సీసీ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులయ్యారు. అక్కడ సుమారు 14 నెలల పాటు సేవలందించిన అనంతరం తిరిగి కాకినాడకు డీఆర్ఓగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనకు రెండోసారి డీఆర్ఓగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పారదర్శకంగా పని చేస్తామని పేర్కొన్నారు.డీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సెక్షన్ హెడ్‌లు, ఉద్యోగులు, అధికారులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు.

## ఇర్రిపాకలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 8:** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల క్షేత్రంలో ఆదివారం అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల పర్యవేక్షణలో శ్రీరామ సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మహోత్సవం నిర్వహించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతు నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ కుమార్తె తోట సునీత సర్వారాయుడు దంపతులు పీటలపై కూర్చుని వ్రత మహోత్సవాన్ని నిర్వహించారు. 700 మంది దంపతులు సామూహిక వ్రతాల్లో పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం రమ సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

## ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 8:** జగ్గంపేట మండలం రామవరం వద్ద ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన కనెక్షన్లను ఇండియన్ గ్యాస్ కంపెనీ అందజేసింది. ఆ కనెక్షన్లను టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ అడబాల వెంకటేశ్వరరావు అందజేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చనిపోయిన నూకరాజు, మన్యం దొర, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ అందివ్వడమే మోడీ లక్ష్యం.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 08:**అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ కనక్షన్ అందివ్వడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యమని కాకినాడ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో ఈ స్టోర్ షాప్ దగ్గర ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో అర్హత కలిగిన సుమారు 50 మందికి కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో ఎల్పిసి గ్యాస్, స్టవ్, రెగ్యులేటర్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజవర్గం బిజెపి ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ, భారత్ గ్యాస్ అధినేత శ్రీనివాస్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా దాట్ల కృష్ణవర్మ మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ఇప్పటివరకు లేనటువంటి మహిళలు పేరుమీద ఎంతో ప్రతిష్టాత్మంగా మన ప్రధాని మోడీ 2016 లో ప్రారంభించారన్నారు. ఇప్పటివరకు సుమారు 15 కోట్లు మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్ లు ఇవ్వడం జరిగిందన్నారు. మోడీ ప్రారంభించిన ఎన్నో పథకాలు ఇంటింటికి నీరు, రోడ్లు, పనికి ఆహారం పథకంతోపాటు పలు పథకాలు అమలవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, కిర్లంపూడి మండలం ఓబిసి అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బుద్ధ పెద్ద కాపు, మారిశెట్టి త్రిమూర్తులు, ఈ స్టోరీ అధినేత బీశెట్టి శివాజీ, దాడి వెంకటేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థిక సాయం



**అల్లవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**ఉప్పలగుప్తం మండలం గోపవరం తిరుమల చెరువుకు చెందిన కొంకి ప్రకాశరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆదివారం ప్రకాశరావు ను పరామర్శించారు.వైద్యం నిమిత్తం ప్రకాశరావుకు రమణారావు ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు,వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, నాయకులు కుంచే బాబులు,మధుర వెంకటేష్,పందిరి సుబ్బరాజు,పరమట రాజశేఖర్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

